
GK & జనరల్ నాలెడ్జ్
బిట్ బ్యాంక్
VOLUME - 1
COMPLETE KNOWLEDGE
నిత్ర పబ్లికేషన్స్

## ఫోర్బ్స్ 30 అండర్ 30లో కీర్తి రెడ్డి



ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక తాజాగా ప్రకటించిన '30 అండర్ 30'లో హైదరాబాద్ అమ్మాయి కీర్తి రెడ్డి కొత్త (24) కు చోటు దక్కింది. 30 ఏళ్లలోపు వేర్వేరు రంగాల్లో ఉన్నతంగా రాణించిన 30 మంది జాబితాను ఏటా ఫోర్బ్స్ ప్రకటిస్తుంది. ఆమె 'స్టాట్విగ్' అనే బ్లాక్‌చైన్ సాంకేతికత ఆధారిత వ్యాక్సిన్ సరఫరా నిర్వహణ ప్లాట్‌ఫాంకు సహ వ్యవస్థాపకురాలు, సీఓఓగా వ్యవహరిస్తున్నారు. ద లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్‌సైన్స్ నుంచి మేనేజ్‌మెంట్‌లో గ్లోబల్ మాస్టర్స్ పట్టాను పొందారు.

## పాకిస్థాన్ వాయుసేనలో రాహుల్ దేవ్



పాకిస్థాన్ దేశ చరిత్రలోనే తొలి సారిగా పాకిస్థాన్ వాయుసేన (పీఏఎఫ్)లో జనరల్ డ్యూటీ పైలట్ ఆఫీసర్‌గా నియమితులై వార్తల్లో నిలిచాడు భారతసంతతికి చెందిన యువకుడు రాహుల్ దేవ్.

## ఎ.పి. తొలి మహిళా రిజిస్ట్రార్ జనరల్ భానుమతి



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా వీఎస్ భానుమతి నియమితులయ్యారు. దీంతో ఆమె తొలి మహిళా రిజిస్ట్రార్‌గా నమోదయ్యారు.

## జేసీఐ వరల్డ్ ఔట్ స్టాండింగ్ పర్సన్ జాజినీ వర్గీస్



జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జేసీఐ) అంతర్జాతీయ సంస్థ ఈ ఏడాది 'ఔట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ ఆఫ్ ది వరల్డ్'గా డాక్టర్ జాజినీ వర్గీస్ ఎంపిక చేసింది. ఈమె భారతదేశానికి చెందిన కణజాల పునర్నిర్మాణ వైద్యచికిత్స నిపుణురాలు. లండన్‌లోని రాయల్ ఫ్రీ హాస్పిటల్ అండ్ యూనివర్సిటీ కాలేజ్‌లో ఆంకో ప్లాస్టిక్ బ్రెస్ట్ సర్జరీ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. వైద్యరంగంలో యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు నలభై ఏళ్లలోపు శాస్త్ర పరిశోధకులకు ఈ పురస్కారాన్ని ప్రతి ఏటా ప్రదానం చేస్తారు.

## వి. ప్రవీణ్‌రావుకు స్వామినాథన్ పురస్కారం



దేశంలో వ్యవసాయరంగ ప్రగతికి తోడ్పాటు అందిస్తున్న శాస్త్రవేత్తలకు, వృత్తినిపుణులకు అందించే ప్రతిష్ఠాత్మక డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పురస్కారాన్ని తాజాగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్‌రావు ప్రకటించారు.

## తొలి భారత నౌకాదళాధికారిణి కరబి గొగోయ్



భారత నౌకాదళం విదేశాల్లో నిర్వహిస్తున్న నౌకాదళ మిషన్‌కు తొలి భారత నౌకాదళాధికారిణిగా కరబి గొగోయ్ ఎంపికైనారు.

## ఐఎల్ఓ పాలకమండలి అధ్యక్షుడుగా అపూర్వ చంద్ర



ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) పాలకమండలి అధ్యక్షుడిగా కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర ఎన్నికైనారు. 2021 జూన్ వరకు ఈయన ఈ పదవిలో కొనసాగుతారు. భారత్‌కు ఈ అధ్యక్ష స్థానం దక్కడం 35 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ప్రస్తుతం ఐఎల్ఓలో 187 దేశాలకు సభ్యత్వం ఉంది.

## వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్

లండన్‌లోని నేచరల్ హిస్టరీ మ్యూజియం ప్రకటించిన 'వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్-2020' పురస్కారాన్ని ముంబయికి చెందిన ఐశ్వర్య గెలుచుకున్నారు. ఈమె ఈ పురస్కారాన్ని పొందిన తొలి భారతీయ మహిళ. నేచరల్ హిస్టరీ మ్యూజియం 'ఇన్‌వర్టిబ్రేట్స్' అనే అంశంపై ఫొటోగ్రఫీ పోటీ నిర్వహించింది. ఈ పోటీల కోసం ఆమె పశ్చిమ కనుమల్లోని బందర్దరా అడవుల్లోని మిణుగురుల (ఫైర్ ఫ్లైస్)ను ఎంపిక చేసుకుని, 'లైట్స్ ఆఫ్ ప్యాషన్' పేరుతో తీసిన ఫొటోకే ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం కింద 10 వేల పౌండ్ల ప్రైజ్‌మనీ ఇస్తారు.



## మిస్ ఇండియా వరల్డ్‌గా మానస వారణాసి



ముంబయిలో జరిగిన వీఎల్‌సీసీ ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2020 పోటీల్లో తెలంగాణకు చెందిన యువ ఇంజినీరు మానస వారణాసి విజేతగా నిలిచారు. హరియాణా యువతి మానిక శికంద్ ఫెమినా మిస్ గ్రాండ్ ఇండియా 2020గా, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మాన్యసింగ్ ఫెమినా మిస్ ఇండియా 2020 రన్నరప్‌గా నిలిచారు. జ్యూరీ సభ్యులుగా బాలీవుడ్ నటులు నేహా ధూపియా, చిత్రాంగద సింగ్, పులకిత్ సమ్రాట్, ప్రముఖ డిజైనర్ ఫల్గుణి వ్యవహరించారు.

## బైడెన్ స్పీచ్ రైటర్‌గా వినయ్‌రెడ్డి




2021, జనవరి 20న ప్రమాణం చేసిన అమెరికా అధ్యక్షుడి ప్రసంగాన్ని తెలంగాణకు చెందిన వినయ్‌రెడ్డి రాశారు. బైడెన్ స్పీచ్ రైటర్‌గా ఆయన ఇటీవలే నియమితులయ్యారు. అమెరికాలో పుట్టి పెరిగిన ఆయన కుటుంబ స్వస్థలం కరీంగనర్ జిల్లాలోని పోతిరెడ్డిపేట. ఆయన తల్లిదండ్రులు 1970లో అమెరికాకు వలస వెళ్లారు.

## శివాంగీ సింగ్



ప్రతిష్ఠాత్మక రఫెల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా పైలట్‌గా శివాంగి సింగ్ ప్రసిద్ధి పొందారు.

## కాలిక్యులేషన్ ప్రపంచ ఛాంపియన్‌గా భాను ప్రకాశ్




ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన హ్యూమన్ కాలిక్యులేటర్‌గా రికార్డు సృష్టించిన హైదరాబాద్‌కు చెందిన నీలకంఠ భాను ప్రకాశ్ లండన్‌లో నిర్వహించిన మైండ్ స్పోర్ట్స్ ఒలంపియాడ్‌లో మెంటల్ కాలిక్యులేషన్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి బంగారు పతకం సాధించారు.

## తిరునగరి రామానుజయ్యకు పురస్కారం



మహాకవి దాశరథి 96వ జయంతి సందర్భంగా 2020 జులై 22న తెలంగాణ ప్రభుత్వం దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారాన్ని తిరునగరి రామానుజయ్యకు ప్రకటించింది.

## ఐరాస ఉత్తమ పోలీస్ అధికారి డోరిన్ మెలాంబో



‘2020 ఐక్యరాజ్యసమితి ఉత్తమ మహిళా పోలీస్ అధికారి’ పురస్కారాన్ని పొందిన జాంబియా మహిళా పోలీస్ అధికారిణి డోరిన్ మెలాంబో.

## మరో ఇద్దరు భారతీయులకు కీలక బాధ్యతలు..!!

అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇప్పటికే 20 మందికిపైగా భారత సంతతి ప్రముఖులకు కీలక బాధ్యతలు కట్టబెట్టారు. తాజాగా మరో ఇద్దరు ఇండో అమెరికన్లకు జో బైడెన్ తన జట్టులో చోటు కల్పించారు. ఫెడరల్ ఏజెన్సీ అమెరికార్ప్స్ స్టేట్ అండ్ నేషనల్ డైరెక్టర్‌గా సోనాలి నిజావన్‌ను, సంస్థ విదేశీ వ్యవహారాల చీఫ్‌గా శ్రీ ప్రెస్టన్ కులకుర్ణిని బైడెన్ నియమించారు.



## చింతల వెంకట్‌రెడ్డికి అంతర్జాతీయ గుర్తింపు



డి-విటమిన్ లభ్యమయ్యే వరి, గోధుమ పంటలు పండించినందుకుగానూ రైతు చింతల వెంకట్‌రెడ్డికి మేధోపరమైన హక్కు(పేటెంట్) లభించింది. ఆయన పండించిన 100 గ్రాముల బియ్యంలో 102 నుంచి 141 అంతర్జాతీయ యూనిట్ల(ఐయూ) డి-విటమిన్ ఉన్నట్టు నిర్ధారణ అయ్యింది. అదే విధానంలో సాగుచేసిన 100 గ్రాముల గోధుమల్లో 1832 ఐయూ ఉన్నట్లు ప్రయోగంలో తేలింది.

◆ భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సమావేశం ఎక్కడ జరిగింది ?

**జవాబు :** బొంబాయి

◆ 58 ఏళ్ళ వయసులో ఇటీవల మరణించిన బాలీవుడ్ సినీ నటుడు ఎవరు?

**జవాబు :** రాజీవ్ కపూర్.

◆ 2019 లో ఏ దేశం అత్యధిక సైనిక వ్యయం చేసింది?

**జవాబు :** US

◆ అయోధ్యలో రామమందిర నిర్మాణానికి వినియోగించే విశిష్టమైన రాతి తవ్వకాలకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ?

**జవాబు :** రాజస్థాన్

◆ రోటర్‌డామ్ ఫిల్మ్ ఫెస్టివల్ 2021లో ప్రతిష్టాత్మక టైగర్ అవార్డును గెలుచుకున్న చిత్రం ?

**జవాబు :** కూజంగల్

◆ పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ లోని ఏ జిల్లాలో నిర్మిస్తున్నారు ?

**జవాబు :** పశ్చిమ గోదావరి జిల్లా

◆ 500 ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటును ఏ రాష్ట్రం ప్రకటించింది ?

**జవాబు :** ఢిల్లీ

◆ అంతర్జాతీయ మహిళా, బాలికల దినోత్సవం ఏ రోజున జరుపుకుంటారు?

**జవాబు :** ఫిబ్రవరి 11న

◆ ప్రపంచంలోని పొడవైన స్వింగ్ రైడ్ ఎక్కడ ఉంది ?

**జవాబు :** దుబాయ్

◆ "కేరింగ్ ఫర్ లైఫ్: ది సిప్లా స్టోరీ ఫ్రమ్ 1935" పుస్తక రచయిత ఎవరు ?

**జవాబు :** తులసి వత్సల్

◆ దేశంలోని ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు 2024 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో ఎంత శాతం నిధులను వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించాలని 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదించింది ?

**జవాబు :** 2.5%

◆ ఇటీవల ఏ దేశంలో ఇంటర్నెట్‌పై నిషేధం విధించారు?

**జవాబు :** మయన్మార్

◆ ప్రపంచంలో మొట్టమొదటి శక్తి ద్వీపం అయిన దేశం ?

**జవాబు :** డెన్మార్క్

◆ 2021 సంవత్సరంలో ఆర్‌బిఐ ఉంచిన రెపో రేటు ఎంత శాతం ?

**జవాబు :** 4 శాతం

◆ పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జి లిమిటెడ్ (పిఎల్‌ఎల్) యొక్క కొత్త సిఇఒగా ఎవరు నియమించబడ్డారు?

**జవాబు :** అక్షయ్ సింగ్.

◆ అత్యధికంగా రాగిని ఉత్పత్తి చేసే దేశం ఏది ?

**జవాబు :** చిలీ

◆ పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ప్రశంసనీయ సేవలను ప్రదర్శించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వేదిక ఏది?

**జవాబు :** అనుభవ్

◆ డ్రాగన్ ఫ్రూట్ ఉత్పత్తిలో ఏ దేశం ముందుంది?

**జవాబు :** వియత్నాం

◆ ఏ విమాన వాహక నౌకను ధ్వంసం చేయడాన్ని సుప్రీంకోర్టు నిషేధించింది?

**జవాబు :** విరాట్

◆ రైల్వే మంత్రి పియూష్ గోయల్ ఏ సంవత్సరంనాటికి భారతదేశాన్ని ప్రపంచంలో మొదటి కాలుష్య రహిత రైల్వేగా ప్రకటించారు?

**జవాబు :** 2030 నాటికి.

◆ ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి డ్రాగన్ ఫ్రూట్ పేరును కమలంగా మార్చారు?

**జవాబు :** గుజరాత్

◆ ఉత్తరాఖండ్ సీనియర్ జట్టు ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేసిన మాజీ క్రికెటర్ ఎవరు?

**జవాబు :** వసీం జాఫర్

◆ 81వ ఏట కన్నుమూసిన భారతీయ టెన్నిస్ ఆటగాడు ఎవరు?

**జవాబు :** అక్తర్ అలీ.

◆ ప్రస్తుతం ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్‌గా ఎవరు ఉన్నారు ?

**జవాబు :** చల్లా మధుసూదన్‌రెడ్డి

◆ దేశంలోని మొట్టమొదటి భూఉష్ణ రంగ అభివృద్ధి ప్రాజెక్టును లడఖ్‌లో అమలు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వ రంగ సంస్థ ఏది?

**జవాబు :** ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఒఎన్‌జిసి)

◆ దేశంలో తొలి లోక్ అదాలత్ ఎక్కడ ప్రారంభం అయ్యాయి ?

**జవాబు :** గుజరాత్‌లోని జునాగఢలో

◆ కరోనా మహమ్మారి నేపథ్యంలో సౌదీ అరేబియా ఎన్ని దేశాల నుండి విమానాలను నిషేధించింది?

**జవాబు :** భారతదేశం, అమెరికా సహా 20 దేశాలు.

◆ అమెరికాలోని ఆస్టిన్ నగరంలో జరిగిన ఫ్లో రెజ్లింగ్ ఇన్విటేషనల్ అంతర్జాతీయ క్లబ్ టోర్నీలో 68 కేజీల విభాగంలో స్వర్ణం నెగ్గిన భారత రెజ్లర్ ఎవరు?

జవాబు : బజ్‌రంగ్ పునియా

◆ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధనకు ఉద్దే శించిన ఆంధ్రప్రదేశ్ విద్య చట్టం 1/982 (సవరణ) బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఏ రోజున ఆమోదించింది?

జవాబు : 2020 జనవరి 23

◆ సోయుజ్ -2 రాకెట్ సహాయంతో ప్రపంచంలోని 40 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నట్లు ఏ దేశం ప్రకటించింది ?

జవాబు : రష్యా

◆ వియత్నాంలో డ్రాగన్ ఫ్రూట్‌ను ఏమని పిలుస్తారు?

జవాబు : 'థాన్ లాంగ్'

◆ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి జట్టుగా నిలిచిన జట్టు ఏది?

జవాబు : న్యూజిలాండ్.

◆ ఏరో ఇండియా వైమానిక ప్రదర్శన-2021 ఎక్కడ జరుగుతోంది?

జవాబు : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు యలహంక వైమానిక స్థావరంలో

◆ ఎథికల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీపై దేశంలోనే మొదటిసారిగా కొత్త పాలసీలను అమల్లోకి తెచ్చిన రాష్ట్రం ఏది ?

జవాబు : తమిళనాడు

◆ అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశించిన చైనా స్పేస్‌క్రాఫ్ట్ పేరు?

**జవాబు :** ‘తియాన్‌వెన్-1

◆ నీతి ఆయోగ్ గణాంకాల ప్రకారం దేశంలో సాధికార గుర్తింపు పొందిన అంకుర సంస్థల సంఖ్య ?

**జవాబు :** 38,756

◆ జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ సీఇవో ఎవరు?

**జవాబు :** ప్రదీప్ పణికర్

◆ ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా ఎంత మొత్తం రుణం అందించేందుకు ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) 2020 ఫిబ్రవరిలో సంసిద్ధత వ్యక్తం చేసింది?

**జవాబు :** రూ. 21,000 కోట్లు

◆ ఇంధన వినియోగం విషయంలో భారత్ స్థానం?

**జవాబు :** నాల్గవ అతిపెద్ద దేశంగా

◆ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఫైనల్స్ ప్రపంచ రికార్డు సాధించిన క్రీడాకారుడు ఎవరు ?

**జవాబు :** షూటర్ దివ్యాన్ష్

◆ అమెరికాలో డ్రాగన్ ఫ్రూట్ ను ఏమని అని పిలుస్తారు?

**జవాబు :** ‘పితాయ’ లేదా ’పితాహాయ’

◆ ఏ దేశంలో అమెరికా భద్రతా దళాలు జరిపిన ఉగ్ర వ్యతిరేక ఆపరేషన్‌లో అల్‌ఖైదా ఇన్ అరేబియన్ పెనిన్సులా (ఏక్యూఏపీ) కీలక నేత ఖాసిం అల్ రిమో హతుడయ్యాడు?

**జవాబు :** యెమెన్

◆ గత వ్యవసాయ సంవత్సరం 2019-2020లో ఏ మూడు రాష్ట్రాల నుంచి వరుసగా అత్యధికంగా 162.32 లక్షల మెట్రిక్ టన్నులు, 111.25 లక్షల మెట్రిక్ టన్నులు, 82.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు కేంద్ర ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) తాజాగా ప్రకటించింది ?

**జవాబు :** పంజాబ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్.

◆ లద్దాఖ్ సమీపంలో చైనా బలగాల దాడిలో ఏ సంవత్సరంలో అసువులు బాసిన 10 మంది భారత పోలీసుల జ్ఞాపకార్థం ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు?

**జవాబు :** 1959

◆ 2020 ఫిబ్రవరిలో స్వీడన్‌లోని బోరస్‌లో జరిగిన గోల్డెన్ గర్ల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏ దేశ బాక్సర్లు ఆరు స్వర్ణాలు సహా 14 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు?

**జవాబు :** భారత్

◆ టోక్యో ఒలింపిక్స్ అధ్యక్షుడు తన పదవికి ఇటీవల రాజీనామా చేశారు. అతని పేరు ఏమిటి?

**జవాబు :** యశీరో మోరి.

◆ భారతదేశం యొక్క మొట్టమొదటి కేంద్రీకృత ఎసి రైల్వే టెర్మినల్ ఎక్కడ ఏర్పాటు చేయబడుతుంది?

**జవాబు :** బెంగళూరు

◆ ఎఫ్‌టి ర్యాంక్ 2021 లో, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ ఏ స్థానంలో ఉంది ?

**జవాబు :** 23 వ స్థానంలో ఉంది

◆ కరోనా నేపథ్యంలో లాక్‌డౌన్‌తో కుదేలైన పాడి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేకంగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందించాలని నిర్ణయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీటి ద్వారా ఒక్కో రైతుకు గరిష్ఠంగా ఎంత మొత్తం రుణాన్ని అందించాలని నిర్ణయించింది?

**జవాబు :** రూ.3 లక్షలు

◆ 'ఎ రోడ్ వెల్ ట్రావెల్డ్' పేరిట ఆత్మకథ రచించిన సీబీఐ మాజీ డైరెక్టర్ ఎవరు ?

**జవాబు :** ఆర్.కె. రాఘవన్

◆ కరోనా వైరస్ మానవ కణాల్లోకి ప్రవేశించి ఇన్‌ఫెక్షన్‌ను కలిగించే తీరును కళ్ళకు కట్టే క్వాంటమ్ డాట్ అనే ఫ్లోరోసెంట్ నానో రేణువును కనిపెట్టిన నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్సింగ్ ట్రాన్స్ లేషనల్ సైన్సెస్ శాస్త్రవేత్తలు ఏ దేశానికి చెందిన వారు ?

**జవాబు :** అమెరికా

◆ డ్రాగన్ ఫ్రూట్ ఎక్కడ పుట్టింది?

**జవాబు :** మధ్య అమెరికా, దక్షిణ అమెరికా అడవుల్లో పుట్టింది.

◆ మానసిక రుగ్మతలతో బాధపడేవారికి సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'కిరణ్' పేరుతో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబరు

**జవాబు :** 1800 599 0019

◆ అంధులు కరెన్సీ నోట్లను గుర్తించడంలో తోడ్పడే 'మొబైల్ ఎయిడెడ్ నోట్ ఐడెంటిఫయర్' (ఎంఏఎన్ఐ - మనీ) అనే మొబైల్ యాప్‌ను 2020 జనవరి 1న ఎవరు విడుదల చేశారు?

**జవాబు :** శక్తికాంత దాస్

◆ శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్‌వీబీసీ) ఛైర్మన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎవరిని నియమించింది ?

**జవాబు :** డాక్టర్ వి.భాస్కర సాయికృష్ణ యాచేంద్ర

◆ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్‌ఎంఈ) కంపెనీల వ్యాపారం పెంపుదల లక్ష్యంగా ఏ రాష్ట్రప్రభుత్వం బీఎస్‌ఈ (బాంబే స్టాక్ ఎక్ఛేంజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

**జవాబు :** తెలంగాణ

◆ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎన్ని బీసీ కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ 56 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసింది?

**జవాబు :** 139

◆ శత్రు దేశాల యుద్ధ ట్యాంకులను పేల్చేసే లేజర్ గైడెడ్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్‌ను DRDO (Defense Research Development Organisation) మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ ఆర్మ్‌డ్ కోర్ సెంటర్ అండ్ స్కూల్‌లోని కేకే రేంజ్ దగ్గర విజవంతంగా ప్రయోగించింది. అయితే ఈ మిసైల్ ను ఏ యుద్ధ ట్యాంక్ నుంచి ప్రయోగించారు ?

**జవాబు :** అర్జున్

◆ తెలంగాణలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల నమోదుకు ఉద్దేశించిన వెబ్‌పోర్టల్?

**జవాబు :** ధరణి

◆ తేజస్ మార్క్–2 యుద్ధవిమానాలు ఏ సంవత్సరం నాటికి సిద్ధంగా ఉంటాయని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ (HAL) సంస్థ వెల్లడించింది.

**జవాబు :** 2025

◆ ప్రపంచ బ్యాంక్, యునిసెఫ్ సంయుక్త అధ్యయనం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఎంతమంది పిల్లలు కటిక పేదరికంలో ఉన్నారు ?

**జవాబు :** 35.6 కోట్లు

◆ మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఐజీ నోబెల్ ప్రైజ్ 2020 ను గెలుచుకున్న వారు ఎవరు ?

**జవాబు :** డొనాల్డ్ ట్రంప్, బోరిస్ జాన్సన్, నరేంద్ర మోడీ, వ్లాదిమిర్ పుతిన్

◆ దేశంలో బాలికల అక్షరాస్యతపై 'ది టీన్ ఏజ్ గర్ల్స్ (టీఏజీ)' ప్రాజెక్ట్‌లో భాగంగా మహేంద్రా అండ్ మహేంద్రా లిమిటెడ్, నాందీ ఫౌండేషన్ సంస్థలు నిర్వహించిన సర్వే ప్రకారం 13 నుంచి 19 ఏళ్ల మధ్య వయసు గల అమ్మాయిల్లో 100 శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రాలు ఏవి?

**జవాబు :** కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ్ బంగ

◆ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు I Fund Womenతో భాగస్వామ్యం కుదుర్చుకున్న సంస్థ ఏది ?

**జవాబు :** Visa

◆ అన్ని దేశాలకు చెందిన ప్రజలకు కూడా మల్టిపుల్ ఎంట్రీ టూరిస్ట్ వీసా సిస్టమ్‌ను ప్రవేశపెట్టిన గల్ఫ్ దేశం ఏది ?

**జవాబు :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

◆ డెబిట్, క్రెడిట్ కార్డుల లావాదేవీలకు అదనపు భద్రత కల్పిస్తూ విదేశాల్లో వీటిని వాడేందుకు తప్పకుండా బ్యాంకు అనుమతి ఉండేలా తెచ్చిన కొత్త నిబంధనలను ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయి ?

**జవాబు :** 2020 అక్టోబర్ 1

◆ 'చైల్డ్ మోర్టాలిటీ లెవల్స్, ట్రెండ్స్ 2020' పేరుతో ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత్‌లో 1990 లో 34 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులు మరణించగా 2019లో ఈ సంఖ్య ఎంతకు తగ్గింది ?

జవాబు : 8,24,000

◆ దక్షిణ భారతదేశంలోనే తొలిసారి డంపింగ్ యార్డులో చెత్తను మండించి విద్యుదుత్పత్తి చేసిన తొలి నగరం?

జవాబు : హైదరాబాద్

◆ ఏది అధిక ద్రవ్యత్వాన్ని కలిగి ఉంది?

జవాబు : డిమాండ్ డిపాజిట్లు

◆ 2020 జనవరి 22న ఈఐయూ (ది ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్) విడుదల చేసిన ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ - 2019లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది ? (ఈ సూచీలో నార్వే మొదటి ర్యాంకు పొందింది.)

జవాబు : 51

◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదనపు నిధులు సమీకరించే విషయంలో ముఖ్యమంత్రి సలహాదారుగా ఎవరు నియమితులయ్యారు?

జవాబు : సుభాష్ చంద్రగార్గ్

◆ శ్రీలంకలో తన మొదటి సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పిన సంస్థ ? (శ్రీలంక ప్రధానమంత్రి మహింద రాజపక్స ఈ కేంద్రాన్ని ప్రారంభించారు)

జవాబు : హెచ్‌సీఎల్

◆ ఏ దేశం 'మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజీమ్' (ఎంటీసీఆర్) చట్టాన్ని సవరిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది ?

**జవాబు :** అమెరికా

◆ 'స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి శోధన సంస్థ (సిప్రి) 2020' నివేదిక ప్రకారం చైనా, భారత్‌ల వద్ద వరుసగా సుమారు ఎన్ని అణ్వస్త్రాలు ఉన్నాయి?

**జవాబు :** 320, 150

◆ నగదు జారీ కోసం RBI ఉంచాల్సిన కనీస నిల్వ ఎంత ?

**జవాబు :** రూ.200కోట్లలో రూ.115 కోట్ల విలువైన బంగారం, విదేశీ మారక ద్రవ్యం

◆ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు సమ్మతి పొంది చేసిన అభ్యర్థన మేరకు కేంద్ర సిబ్బంది, ప్రజానివేదనలు, పెన్షన్ల శాఖ ఏ రోజున ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్‌ను రద్దు చేసింది?

**జవాబు :** 2020 జనవరి 14

◆ అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు ?

**జవాబు :** జులై 20

◆ రైల్వే మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధిలో భాగంగా భారత్ ఏ పొరుగు దేశానికి 10 బ్రాడ్‌గేజ్ డీజిల్ లోకోమోటివ్‌లను పంపించింది?

**జవాబు :** బంగ్లాదేశ్

◆ రష్యన్ భాషలో బోధించడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల ఏ దేశ రాజధాని కీవ్‌లో భారీ నిరసన ప్రదర్శనలు జరిగాయి ?

**జవాబు :** ఉక్రెయిన్

◆ తమ తొలి సైనిక ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టినట్లు 2020 ఏప్రిల్ 22న ఏ దేశం ప్రకటించింది?

**జవాబు :** ఇరాన్

◆ కరోనా నేపథ్యంలో లాక్‌డౌన్ సమయంలో మహిళలపై గృహహింస పెరుగుతున్న సందర్భాల్లో ఏ దేశంలో మహిళలు మందుల దుకాణానికి వెళ్లి 'మాస్క్19' అనే సంకేత పదంతో తాము బాధితులమని సూచిస్తే తక్షణ సాయం అందే ఏర్పాట్లు చేశారు?

**జవాబు :** ఫ్రాన్స్, స్పెయిన్.

◆ కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో భాగంగా మరణాల రేటును తగ్గించి వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట వేసేందుకు ఏ దేశం ప్రజల్లో అవగాహన పెంచడానికి 'యునైట్ అగైనెస్ట్ కొవిడ్ – 19' పేరుతో ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది ?

**జవాబు :** న్యూజిలాండ్

◆ కరోనా ధాటికి ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్తబ్దత నెలకొనడంతో ఎంత మొత్తం మేర ఉన్న ప్రపంచ జీడీపీపై తీవ్ర ప్రభావం పడి ఆర్థిక సంక్షోభం పొంచి ఉన్నట్లు ప్రముఖ ఆర్థిక సంస్థలు తమ సర్వేల్లో పేర్కొన్నాయి ?

**జవాబు :** 86 లక్షల కోట్ల డాలర్లు

◆ ఏ నగరంలోని బ్రాంక్స్ జంతు ప్రదర్శనశాలలోని నాదియా అనే పులికి జంతువులకు సంబంధించి ప్రపంచంలోనే తొలిసారిగా కరోనా వైరస్ సోకినట్లు ఇటీవల గుర్తించారు?

**జవాబు :** న్యూయార్క్